శ్రీ భేంటి రామశతకము

13362

ఈ చిన్నపొత్తము రచియించిన కవి శేషపట్నార నరసయ్యగారు. వీరు నల్లగొండ జిల్లాలో చేరినరామన్నపేట వాస్తవ్యులు. వైష్ణవభక్తాగ్రేసరులు. తమశతకము జీడికంటి శ్రీరాములకు అంకితమిచ్చి యున్నారు. ఇమ్మహాక్షేత్రమును గురించి ఎల్లరకు తెలిసిన విషయంబగుటచె యిచ్చట నుదహరించు టనవసరము. ఇక్కవి "వానకొండ శతకము." నిరోష్ఠ్యముగ రచియించి యున్నారు. పాఠకమహాశయుల యాదరమున్నచో త్వరలో వెలువడును.

కవిత్వము గురించి ఇచటనొక్కింత విశదీకరించుట సమంజసము అంత్యప్రాస "క" నుండి యారంభము జేసి "ళ" వఱకు గూర్చుటచే సమయానుకూలముగ వచ్చుటచ్చట గ్రామ్యాన్యదేశీయ పదమ్ములకూడా నుపయోగించినారు. గ్రంథమూద్యంతము వఱకు భక్తిరసముచే యొప్పారుచున్నది. ఇట్టిసులభశైలిగలశతకము నాల్గవతరగతి బాలురకుపఠనీయగ్రంథముగా నియమించగలరని భాషాపోషకులగు సర్కారువారిని, భాషాభిమానులగు ఉపాధ్యాయులను సవినయముగా ప్రార్థించుచున్నాను, ఈగ్రంథము భాషానిలయముకిచ్చిన శేషపురం నర్సయ్యగారు ముద్రితముకొరకు ప్రోత్సాహపెట్టి ద్రవ్యసహాయముచేసిన భాషాభిమానులగు శ్రీయుతగంగుల కాయిరెడ్డి ఉపాధ్యాయులు మిక్కిలి ప్రశంసనీయులు. వారికిందు మూలమున కృతజ్ఞతాభివందనము అర్పించుచున్నాము.

గ్రంథాలయమునకు లభించినరెండు ప్రతులయందు లేఖని దోషములు మెండుగాగలవు. సాధ్యమగు నంతవఱకు సవరించితిని. ఇతరదోషములు, కన్పట్టినచో పండిత మహాశయులుఁ దెలుపఁ ప్రార్థితులు.

ఈ అముద్రిత గ్రంధరాజమును ప్రధమకుసుమముగా ప్రకటింపబడినది. కొలది రోజులలో "కొలనుపాక మహాత్మ్యము"ను ద్వితీయ పుష్పముగా ప్రకటించుచున్నాము. భాషాభిమానులగు వారు తగుప్రోత్సాహమొసంగ ప్రార్థితులు.

బహీరామియా గ్రంథాలయము.
కొలనుపాక (నల్లగొండ)
౧—2—34

ఇట్లు విన్నవించు భాషాసేవకుడు.
గంగరాజు రఘునాధరావు,
కార్యదర్శి.

ఓం.

అవిఘ్నమస్తు

జీడికంటి రామ శతకము.

సీ॥ శ్రీరామ రామనిన్ సేవింతు తొల్లింటి నేటి నేరముల మన్నింపు మంటి ।
ఏకాకినై బ్రోతె లోకాళినన్నింటి । నతిజేతు గావవే నన్ను నొంటి ।
అనిలో ప్రతాపమేమని జెప్పనిపింటి । రతిబాణముల వీచిత్రంబు
పొంటి । మునుమున్నె నిను గొల్చి ఘనుడయ్యె ముక్కంటి । ధరమిం.
చెవిరి నీపదంబులంటి । ఘనదయాంబుధి వంచునిక్కముగ వింటి ।
గావబూనెదవేని మేల్గంటిమంటి । సిరులకిరువైనజంటి శ్రీ జీడికంటి
ధామ సుగుణాభిరామ శ్రీరామరామ.

2. బరిమార్చితౌర నీశర జాలమునలంకగల ఘోరదుష్ట రక్కసులవంక
రామునిన్నెన్న నేరగ జాలడౌగదక మొదలగు ఘనులైనతుదను శంక ।
రండైనను చో నెరుంగజాలు నెపుంక । నిత్య నిరాకార నిష్కళంక ।
వందితాశేషగోవింద శ్రీవత్సాంక బాపవే నాదు బాపంపు శంక ।
ఎగ్గుజేసియు శరణన్న నేలు దింక । ఘనదయానిధి వీవనియనుటబొంక ।
సిరులకిఱవైనజంటి శ్రీజీడికంటి । ధామసుగుణాభిరామ శ్రీరామరామ.

3. శంకరి కంధరునిపై బల్ కీమునిదాక । కొలువుంచితివి మంచి కోతి
మూక । బ్రహ్మేంద్రులకు నున్న బల్ జబర్ నీకౌక నిఖిలమెల్లప్పుడు నీయు
ల్లాఖు । లేశమేనియు జూడ లేదు. నీకొక టేక । నిగమాంత వేద్యంబు
నవశీక । అఖిలమోహన కౌరియాగదా నీటీక । భక్తాళిపై నీమబల్
ముజాఖు । దానవులతోడి నీవు గాతౌరమోఖు । స్వామినిను గొల్చు
వారలకేమిధోక సిరులకిరువైన జూంటు॥

4. దట్టిజూడ లేను దేవర పాదములు దక్క వసుధపై నెందు నెవ్వారి
కొక్క మితిలేని నిగమసన్నుతుల కేనియు జిక్క । ననుమాట
నెక్కవంటైన లెక్క । సిరినిన్ను మరిగి నేమరక తా పెంపెక్క । ఏక
వౌరనన్నేలు చక్క । తమదయ లేమికె తపములాడగ గ్రక్క ।
తరుముని మాయ కృతంపుటిక్క అఖిలభువనాళి నీవు లీలైనయిక్క ।
ఆదిశేషుండు నీసొంపైనపక్క॥ సిరులకరు॥

5. సన్నుతించగ నేర్చు మున్నె నిన్ను పినాక జూడనాతండు మంజులవివేకి ।
మనసునిన్గొల్వ యొమ్మెదుగదా పల్లాకి దానబుట్టెనుగదా తగ నివేకి ।
దయ నెలసిక లేదు తమసరి చాలాకి నేరమెంచక గొల్వ నేరటూకి ।
నిర్హేతుకముగనా దురితంబు జేర్చాకి దీవించునాను నిదేదిమాకి ।
యొనర వైకుంఠపురము నీకొప్పచాకి । లలితభవధాఖ్యవేదంబులకు
ఖురాకి ॥సిరుల॥

6. ఎన్నింతువని యెంతు నిన్ను వేమరు మ్రొక్కి । బహుళాపరాధ కూప
మున జిక్కి । గతిజెడిన తియంటి గానరాదే చక్కి । పలుమారు మొర
జేతు భయముదక్కి । ననుగావవే గరుడుని మూపుపై నెక్కి । రహి
సేయు నాదు నేరములు శిక్కి । మితిలేని తమక ధామ్మృత మాని మది
సొక్కి । రేబగల్ గోరి నూరిల్లుగ్రుక్కి । వెలగగాజేయు భవముల
వలియు ద్రొక్కి । మనసు నీనామ వినుత యోజనము మెక్కి॥ సిరుల॥

7. అతిపాపమతినీవెనతినీవు । సదయునీపదము లాస్పదము నాకు । గతి
లేదు వేఱొండు గాదు రామ పరాకు । నమ్మితిసుమి కఠినంబు జేకు ।
ఆ రసంరక్షణ కపకీర్తి జేబోకు నివాడజేపగుం నానితాకు । తము
గోరినంతి సేయదయ సేయ వేమారు దైవమా నీమహాత్మ్యంబెకీకు । లేశమే
నియు నినుగొల్వ లేనుసాకు । మోక్షదాయక నీవెనా రక్షరేకు॥ సిరుల॥

8. కాదుపొమ్మనకిక లేదు వేరొకదిక్కు । అయ్యయోయన్న శేకయ్యె
టక్కు । లోకమాతకు దగులోగిలినియక్కు । నుడివించునన్ను నిక్క
డుగడక్కు । అమితమహోఘంబు లాచరించితి పెక్కు । నేడుజొచ్చితి
బ్రోవు నిమరక్కు । సనకాదిమునితతి పొగినికే మ్రొక్కు । తమ
కర్పితంబైన తపశుదక్కు । నోటనుతిజేయలేనింత బాపడక్కు
ఘోరవిధికన్న రాదు నిద్దైనటక్కు॥ సిరుల॥

9. రోగాతురుడను వేఱొండుమార్గ మెరుంగ । తముగొల్వజాల నేమ
ము జెలంగ । పేరైనదల్వయోపిక లేదు చదువంగ । మూర్ఖచిత్తుడ
కడు మోహనాంగ । మొఱ చెవిజేర్చనికి బ్రొక్కితి సాష్టాంగ ।
రక్షించవే ఖగరాడ్తురంగ । రామయున్నడు లేని ఉద్దినికి జేరంగ ।
శోచ్చెననుగూర్చి హేతువగనంగ । కాదనెదవేని నేలరోగముదాలంగ ।
దయ్యయో మ్రొక్కి వేసారితయ్యరంగ॥ సిరుల॥

10. నిన్నెరింగి నుతించనేర్చినాతడెయోగి । ఆద్దిరాతమరిపొస్వాదిభోగి ।
అలసదాశివుడు నియాశక్తిగోరెడిజోగి । లీలనిన్నెరిగి తేలేదుసేగి ।
కడుగొల్చునిన్ను నారదుడువింతబైరాగి । తనవీణెతో తనంతటూని
మ్రోగి । విడజాలడెపుడునికి విగతదుర్భవరోగి । కామాదివైరుల
కడపరాగి । నిఖిలదేవత తతిగొల్చు నీమలోగి । యుండజేయవె నన్ను
నియండడాగి॥ సిరుల॥

11. ఏలుకోనివాడ నేలజేసెదజాగు । కాదనిటీకిందుకరుణబాగు । యీవుగావ
నిన వీడెవని మాటునకేగు । దొడ్డపాతకమున దొప్పదోగు । తప్పు
లెన్నైననికిదలచినంతటడాగు । ఇంపునికెపుడు యోగంపుతోగు ।
దుష్టులపాలిదుర్దోషముల్ చెలరేగు । తుదమయింతపరాక నదర
మూగు । అతిదయానిధివీవని శ్రుతులు మ్రోగు । కల్లగాదింత నీకీర్తి
కడలసాగు॥ సిరుల॥

12 తగదాసజనుల బ్రోవగ గాంచితొజగ్గు । అసురాళిజేసితొరోరనగ్గు ।
అలరమాదేవి నాహోజేసితివెసిగు । నేడె నీదయగలవాడెగ్గు । ఎంచ
కమ్రొక్కెద మించజేసినఎగ్గు । లోకంబునీమాయలోనమొగ్గు ।
సుచరితనీజాడ జూడగానగులగ్గు అపత్సభాబాపుమయ్యరుగ్గు ।
అమితనీనుతిలేమి కొందైనతగ్గు । గాదెవానిని వైరివర్గంబులగ్గు॥ సిరు॥

13. ఎట్లయిన నగుచుండు నీదైనసియిచ్చ । ఇంపునీశాల్యంగరంపుపచ్చ । నిజవశారవశాస్వార్థనిబిడంపు నీరచ్చ । పొలతిసర్వంబునకు బోలుమచ్చ । ము క్కడోనినుగొల్చి ముల్లోకములు మెచ్చ । పాతకౌఘధిపుడైన పాటు హెచ్చ । పాలించు నన్ను నీ పైభక్తి కడు రెచ్చ । ఆర్తి బెంచక జేయ కయ్య వెచ్చ । భరముసీదంటె భవములవారబుచ్చ । మెచ్చునీదయ కెవ రేమి హెచ్చుతచ్చు॥ సిరుల॥

14. మచ్చుజల్లితివేమొ మహిమీద మంత్రించి తెలియదెవ్వరికి నీ తెలువు మించి । లీలకోదృంచట వాలినెందుకొ పొంచి లలిబ్రోవు పాప జాలములజించి । ముటిపించు నీమాయ ముల్లోకములముంచి సకల విశ్వము నీభుజావసంచి । సుగలబోచితె రక్కసుల చిత్రగతిద్రుంచి నినుగొల్చిమనుట లన్నిటికిమించి । చాలనినుదల్పమికి తనువేల పెంచి । ముంచు నీ పేరుఘనభవములనుదించి । సిరుల॥

15. యాచించినాడ పేరాసతో చెయిజాచి వానికెక్కిన దాతవంచుదోచి । పూని నిన్ బొగడగా లేనివారలజూచి అసియాడనివదు మాయా పిశాచి । హాటకద్యుతి నీకిరీటరత్నమరీచి నిత్యనూరులుమదినీకలాచి । వద్దరిజే లేదొండు తుదవనితో పూచి తారీపుతమ మహోత్తరపుకూచి । దండమర్పింతు బ్రోవు నాతప్పుదాచి । నిన్నెటింగి తెమేలు మున్ము న్నెనోచి । సిరుల॥

16. కడునిన్ను మోహించి విడనొకప్పుడు లచ్చి ఎప్పుడు నీ పెంపు పేరెల్ల మెచ్చి । పరమపావనము నీప్రఖ్యాతములు దచ్చికడలందునిండె బల్యాంతులెచ్చి । తలు ముదుఃఖముల నితలపులోపటజొచ్చినంతటదీరు మోహాంపుపిచ్చి । అసురాధములు పుణ్యులైరి నీచేలచ్చి అలరమెల్ నీవు రయేమైనయిచ్చి । వెలుదెచ్చును కామసంతతులురెచ్చి । ప్రణతు లొనరింతునిదె ప్రదక్షిణమువచ్చి । సిరుల॥

17. రామ మ్రొక్కెద నపరాధమింక క్షమించు నమ్మితి నేను సొమ్మటంచు । నెన్న నాకొండుదిక్కెన్నదే మొతలంచు రక్షించు లేక నిరాకరించు । నెటులైననీవెయెన్నటికైన మోదించు మదినెంతు భక్తాభిమానివంచు । సదయ నాకెపుడు నీపదభక్తి గీలించు దీనశరణ్య దుర్దశహరించు । మహితదయ లేమికె మాయమించు । అజహరాదులకైన మోహముప ముంచు । సిరుల॥

18. తుర్తునీపేరు భక్తులసంతతముగాచు పెనురక్కసులకది పెద్దశిక్ష యిచ్చు ।
ఘనుడువిధాత నిన్ జ్ఞానదృష్టినిజూచు అద్దిరానిడేర పెద్దతాచు । ఇద
చిదీశుడవు నీచిత్ర మెవరికిదోచు మెప్పించనేర నాతప్పుదాచు । పర
మార్గమై నీకృపావీచికలీచు అతిభక్తిముక్తి ఉయ్యాలలూచు ।
నీకమలయాజ్ఞ సకలలోకాల్ప్రోచు । మనుజతతిపాల దుష్టకర్మంబు
లేచు । సిరుల॥

19. భూరేణువులనైనఫూని ఎన్నగవచ్చు గాని నీకథల నిక్కముగమచ్చు ।
కైన లెక్కించశక్యముగాదు బల్ హెచ్చు నీలీలనుతి మంచిమేలు
దెచ్చు । నిగమంబులెల్ల నీనిలువుదయకే మెచ్చు దాననెవ్వరికిని తలపు
హెచ్చు । అదిలేక నేకదా అఖిలపాపముదెచ్చు ప్రార్థింతు నేర
ముల్ బారబుచ్చు । దిద్దనిలువదుమనసుదే పెద్దచిచ్చు । అయిన
నీకృపలేమి కొండైనతచ్చు । సిరుల॥

20. మునితతి యేమిటి ఘనతపంబొనరించె దాత తానెట్లు వేదమురచించె ।
గ్రహరాజు తానెందు ఘనుడై ప్రకాశించె సురవరుం డేదానశరము
నించె । సనకసాదులను నేజాడ సిద్ధిఁ హించె శివుడైన యెట్లు ప్రసిద్ధి
గాంచె । కమలావధూటి లోకము నెట్లు పాలించె నిఖిల హేతువ
నిర్వహించె । కారణములేని తమకటాక్షంబునుంచె । గాక నొండేమి
లేదు సాక్షాత్కరించె । సిరుల॥

21. కమలామనఃఖేల విమలపదాంభోజ హాటకాంబర రవికోటితేజ ।
రఘుకులాంబుధిసోమ రామమహారాజ కరుణాంబునిధి భక్తకల్ప
భూజ । ఆగమాంతవిహార యఖిలకారణబీజ హరుడైతె జేయు ని
న్నె జేగిపూజ । తరియించుటకు తాముదక్కలేదేరోజ జూడనేరికి
గనలేదువాజ । నిగమములుజేయు నీపంతనిలచిబాజ । పెంపుదీపించె
నీకరుణ పెద్దపేజ । సిరుల॥

22. విధినిఁజేసితివి ఈవిశ్వంబునకుఖాజి ఘనకాంతి నీతురంగంపుపుంజి ।
పవననందనుఁడు నీబంట్రౌతుబత్తెజి సురలఁజేసితివిగా సర్ఫరాజి ।
సారది నిన్నని మెక్కు శుకుఁడు బల్ బావాజి పరిచితో మునులనంద
జీనిరాజి । అలమహాదేవి నీకలదు మేల్ జవ్వాజి దనుజాలు నీబాణ
తతికిభాజి । మొండి నినుదెలియ దలరావణుండుఫాజి । మ్రొక్క
దనుఁజేయు నాపాపములను మాజి । సిరుల॥

23. బందగీ శ్రీరామచందర్ మహారాజు పావననీబంటుబిల్ ఫరేజు । దయ నేలువా వేదతమరిదస్తావేజు వద్దుజేసాన ముద్దత్ దరాజు । అభయ మిచ్చుటకుఁ జెయ్యివు చేరుతజూవీజు కరము నీసరి లేదు కారుసాజు । తత్వజ్ఞుడై తెనిసుదలచుహర్ హమ్రోజు పాలింతువే భువిబల్ సహాజు । తెల్లజేయుము శ్రీముకుంద దిల్ మిజాజు । దలతు నీపేరు భవరోగ ములకిలాజు । సిరుల॥

24. మెచ్చితా నేఁజూచు లచ్చినిన్ శ్రీకేగంటు శేషుఁడు నీకిఁక భువి లేదు దంట భవమెడబాపు నీబాటుబంటుకుబంట శ్రీముకుంద నిన్ను రో జొక్కగంట । గావింతె లంక రక్కసుల పీనుగుపెంట సరెనని మెచ్చించకురలుమింట । కాదుసుమా బొంకు లేదు నీశాకతంట భక్తులకో అంకె నీము క్కి పంట । మెలగుదా కౌర ఇహపరంబులనుకంట । వేడుకొని నిన్ను శ్రీముకుంద వెంటవెంట । సిరుల॥

25. నిగమంబులేని వర్ణించలేవనువాట నే నుతించెదనను కోటి మాట । నిర్హేతుకముగనన్ గరుణించ మనినోట మెుట్టబెట్టినాడ సుందరకిరీట । ఎడలేక కీర్తింతు నోడయ నిన్నే పూట నీకథలన్ని జానిజము తేట । భక్తహృదయాళి నీకుపువ్వులతోట మిగులఫలంబునీమీదిపాట । అఖిలబ్రహ్మాండమంత పీకైనపీట । దండమర్పింతునిదిగో రత్నాలమూట । సిరుల॥

26. భువనాల సవరించితివిగదా నీపొట్ట నీళ్ళపై నిలిపితో ఆళ్ళకట్ట । స్రష్టై ననిపట్టి సృష్టించుటకుదిట్ట కాదెనీ గుజ్జంబు గరుడపిట్ట । పవళించె దేమోపెన్ పాముపై భయపెట్ట కప్పితే మంచి బంగారుబట్ట । ఉప నిషత్తుల మర్మమెప్పునీ తలచుట్ట భళిరనీపడతి సంపదల పుట్ట । మిం చునినుగొల్వ యెవడైనమిన్నుముట్ట । చెల్లునా వేరెకథలింక చెవునబెట్ట సిరుల॥

27. రాఘవా నీళ్ళపైతాళ్ల చక్కగనాటి ఘనవిశాలంబైన కడలిదాటి । నీలరంజిలగ పెన్ కోతి మూకలతోటి లాగిచేయించి తా లంకలూటి । లేదు లేదిక నెందు లేరు నీకో సాటి కడవింత తమసాయకములనూటి । సురలెన్న రావణాసురుని తేలల్ మీటి చంపి చేసితె విభీషణుని మేటి । సుంత నిన్నెన్నవైన నే నెంతపాటి నుతులు కేజాల నతులుంతుమదిని కోటి । సిరుల॥

28. నిన్నె తలంచి నుతించువన్న రెండు పుట్టి యముడాప్ప నెప్పుడో నెత్తా
గ్నికొట్టి । వెయ్యేల నినుదల్వ నయ్యేలకేతుట్టి అమరుండు తెమపధం
డములు పెట్టి । అలబలివేడ నా డైతివెందుకో పొట్టి అలరుదుసంద
నయ్యాలగట్టి । నయముగా సిరిజవ్వనంబు గొంటివిజట్టి నిరధి నీయిం
టినీళ్లతొట్టి । పెద్ద చదువరియన్న నీ పెద్ద పట్టి చక్కగా బెట్టు జగము
లనొక్కయుట్టి ॥ సిరుల ॥

29. అమరేశ నామ మఖిలలోకుల కొంటు గానని వెవరికి గావ్వకంటు । మలి
నులకలిమాయ మఱుగువడు తలంటు దనుజులపైదలార్చు తమరి
గంటు । ఘనులకేనియును హంకారమే బలగొంటు వదలక సంసార
వనధి గెంటు । నిదయచేత నే నెటిభక్తిమదికంటు అగులమేల్ నీకెవ్వ
డైనబంటు । పూని లెక్కించ రాదింత నినిఘంటుమదిరి నినుగొల్వలేదు
దుర్మార్గుడులంటు । సిరుల ॥

30. దేవనినుదల్వక దెచ్చుకొంటిని చేటు పడెగదా భవముల బందిపోటు
గదిసె నింకెటుజొత్తు మదికి తొందరపాటు తేకమైనను దాగలేను
వోటు । ఏలిక వాచేయు మిసుమంత వోడ్పాటు మను పు నిపాదప
ద్మములచాటు । జేరగోరితినయ్య జేబోకు టాటోటు దైవమా
దునిదయవదీటు । సక్కితము దక్కగలదె వేరొక్కబాటు గద్దరిం
చకు జేయుమనన్ దిద్దుపాటు । సిరుల ॥

31. జీవకోట్లెల్ల రే దేవరచే బుట్టు నిగమాళి కెప్పుడు నిడపట్టు ।
సనకసాముల కెవ్వడ నుపమంబగు గుట్టు బలుమాయ యెవ్వని వలన
గట్టు । కరమదెవ్వనిది చక్కంబైనపడికట్టు పెనుదీనుల కెపడు పె
ట్టుచెట్టు । ఎవ్వనిమహిమ బ్రహ్మేంద్రాదికనికట్టుపట్టు రే నుతిమూలభ
వముగొట్టు । నెన్న నేటికి నీవె కావన్నవట్టు పెంపు జెడనీకయ భయంప్రభి
క్షపెట్టు । సిరుల ॥

32. కరుణతో బ్రోచేటి బిరుదుండెశరణంటె పరుడనా నిదు కింకఱుడ
నింటె । అన్యులెవ్వరు గాతురది గాదు పొమ్మంటె కీర్తి కింపౌనె
రక్షింపకుంటె । నిఖిలంబునవ్వాడా ని వెఱుంగనిదుంటె తిట్టుదీవించు
నే నిట్టులంటె । అనుకో నీవు భక్తాభిమానంబుంటె ఘనుడవె
దునికర్మమంటె । రక్ష కామే లె యీ పరిపక్షముంటె । ఆర్తరక్షక బలి
కితియార్తి పొంటె । సిరుల ॥

33. కుబ్జనీకేపాటి గొప్పనజరుబెట్టె నేవయహల్యేమి జేసినట్టె । శేమూ
రాయకోసేదేమి నోముచేపట్టె యమునరవెల్లేమి జేసిపుట్టె । ఉడుతనీ
కైజేయు పాడుగొంత పాడకట్టె తమవిభీషణుడెంత తలచిపుట్టె
శబరిజేసినదేమి శౌరిమదిదట్టె తగమికి వీడేమి మిగులదిట్టె । దయ
యునేడేమో పక్షపాతంబుగొట్టె కటకటాయెందు జనువాడగతు
లుగిట్టె । సిరుల ||

34. గొడుగుగాయెత్తె తౌరానప్రేలితోకొండ భుజపరాక్రమ కృపాపూర
పండ । నయమెరింగితె నీదు నామమేకలకండ వేడజాలను దయా
జూడునిండ । అంజలిమోడ్తు నీకసమానకోదండ రామపరంబు నిర
చ్చుబండ । మఱగిసిన్ననిదుర్మద దుష్టులను దండధరుడు వేయించు దుస్త
రపుబొండ । దగిలిసుడిగొంటి ఘోరపాతకముయండ నన్నుమనజే
యు తమచరణంబులండ|| సిరుల||

35. నిన్నెఱింగినుతించ నేరమంటిమిచెడ్డ శుకమునివినుత యేలకలదొడ్డ ।
అలరుసిన్నని పాల్కుడలకడపటిబిడ్డ । తమకథల్మేలురత్నాలగడ్డ ।
బత్తారుతమరికి బంగారుశాలుడ్డ చక్కాలతెలివుపు లెక్కగడ్డ । జేసు
నీయెడనాదు చిత్తమునకసడ్డ బంటునైతమరి పాలింట బడ్డ లేశ
మేనియు నీకొండు లేదుసడ్డ అధికదయశాలివంచు నేనాశపడ్డ||సిరుల||

36. జూపిరక్షింపవే నీపాదములనీడ వింతనిన్గొల్వ నేనెంతవాడ । తూ
గలేరెవరు నీతోనిల్చిపోరాడ తగుకీవినీదు రత్నాలమేడ । సిరియేయి
బుంగు దుస్తరమైన నీజాడతిరముగా తరమెని న్దేరిచూడ । ఘనులెల్ల
నినుమున్నె గనిరిమేల్సవకూడ । యొదయనీవాడనే నొఱులవేడ
తడవుదొలగించు మిడుముల కరుణతోడ । మ్రొక్కులిడుచుండెదను
నేలపెక్కులాడ|| సిరుల||

37. ఏరికైనను కామ మేరమూబరతిండి లేశమైననువిడదాశమెండి । నడనీదు
వినుజాడ నడుమదొంగలగండి మనసునీకథలింత వినదుతొండి । తమ
నుమిన్నకమౌదిన్ దలచువాడేదండి యెన్నవాదశది శలెల్ల నిండి ।
కరమర్ధిమించు నీచరిత మేలుపసిండి । దురితసంకలితు లీధరనుచండి ।
వైనతేయుండు నిమసవారిబండి నిమ్మ్రొక్కెద రక్షించు నేటినుండి
సిరుల||

38. పంపితివాలంకపైకి కోతులదాడి చాలవర్ధిల్ల విభీషణుడు వేడి । నీవెగ్రా
హణుడని నీచేతలల్వ్యేడి మఱి పెనిచేత సేమమాయలేడి । నినుగొల్తురా
మహానీయులందఱుగూడి సదయనిన్ననిర్మెయిమ్మ దిదియేపాడి । గాలు
వంగరాదేరికని మించినిమోడి దివ్యదాసునకు వేటొక్కడేడి । మఱు
గుజొచ్చితి రోగధర్మములకోడి । కరుణబ్రోచుట దేవరబిఱుదువాడి॥
సిరుల॥

39. కొలువుంచితివి మంచిగొప్పకోతులదండు చావుకేగాని పగరావ
ణుండు । నాతిగాజేసితో నాడుతాతిదిగుండు పదిరిలోకములు నీమత్తి
నుండు । మానకనినుగొల్వు మనమునమునిపిండు ప్రకటమై వారి
కోరికలబండు । నిజముచేతనకోటి నీదెసాహైన్మయుండు రామనీద
గుపరాక్రంబుమెండు । యొడయ నీదయపాపంబు కడలియొందు,
దలపలేదెందు నీకంటె దాతయొండు॥ సిరుల॥

40. నినుమదిగీర్తింతు నిండనన్నపడాడు ధరలేదునీకంటె దండిదేడు ।
ఎల్లదీనులనెంతో యేలితివలనాడు లీల నీబిఱుదెంత నేడు. కడువేడ్క
నిను నారదుడువింతగొనియాడు పరమెఱుగును నిన్నుమఱుగువాడు ।
నీకథల్గలచోటనిజముశేష వేలోనగూడు. నీదయగలవాస్కికేది కీడు ।
మేలునీదయలేకెవడు గోలుకోడు । వీక నీచరణంబులేనాపతోడు॥
సిరుల॥

41. బ్రహ్మపుట్టిల్లు నీవడసితామరబొడ్డు వేడినిన్నెఱుగని వాడుగొడ్డు ।
నిఖిలలోకములలో నీమంత్రమేహెడ్డు మిత్రిపాలిటికది నెత్తిదు
డ్డు । ఘనమైననీమాయ గడవరావదిగడ్డు భక్తులకెల్ల పాపమ్ముమ
డ్డు రామయింతంతనరాదన్న నీదొడ్డు బాపుమాయయ్యనా భవపుజడ్డు।
రచ్చనీజాడభేదించ రానియొడ్డు । చెదిటిజొచ్చితి మ్రొక్కెమొఱబె
ట్టియడ్డు॥ సిరుల॥

42. ధాతకే తెలియదు తమరిశాపురికాణ, యుండునో లేడో వేరొండు
జాణ। మెలగునీకనుసన్న కలుములనెరజాణ రచ్చవాయిందు నారదుడు
వీణ। రామానమోస్తుతే నారాయణాయ పురాణసుప్రసాదానురూ
ప ప్రమాణ । తిమరికైనువకా రదనుజకోటులదాణ మునిలోకవిను
త యమోఘబాణ అప్రమేయముకంద మహాప్రవీణ। వెతుకరానట్టి
చోట బెట్టితివితాణ॥ సిరుల

43. నీభక్తజనగోష్ఠి నిర్వాణనిశ్రేణి దండములు నీకు గోదండపాణి । తమకొనరింతురా తపసులు పారాణి నగమార్గమము లెల్ల నీపురోణి భూవలయంబెల్ల దేవనీతిరుగాణి తతీమి శేముల బాపు తమరిరాణి । నీవె యేలెదవార యావత్తు మార్గాణిపనర నీయంఘ్రియుబుట్టెను త్రివేణి అఖిలమై యుగను నీకోడలైనవాణి । యింతవివరింప జేతు నీవెంతో ఱో ణి॥ సిరుల॥

44. మదికిఅవ్వంత నీపదపద్మముల చింత గలుగజేయుమిమేలు గాదాకింత । దేబోధకరినంబు దినదినమింతింతగతి నీవెయికదటీగాన సుంత । ప్రాపు జూపించవే నీపాదముల చెంత దండమర్పింతు వేదాంతశాంత । పాలించవలెనన్ను పరిహరించితె వింతగాదె నీశపథంబు శేషపాంత । కోటిరవితేజ సగుణనిర్గుణయనంత లచ్చిరమణుగును నీజాడలిచ్చ కొంత॥ సిరుల॥

45. రక్షించయిక లేదు రామ నీసరి నేత యెంచెతానెంతో యోచించి ధాత । పావని గడుమంచినీవు యేలినమాత । నీయాజ్ఞచే వీచునీటి తాత । చిత్తమునన్నేమి జేతువో తర్వాత దలతునిన్నెపుడు సీతాసమేత । మిన్నకగను చుండునిన్ను మనోజేత । నీవు టుంబినిగదా లోకమాత । కోరిమ్రొక్కెద త్రిజగదాధార భూత । అనుపమానంద చిరసనాతనయ తీత॥ సిరు॥

46. కడుమాయ పెన్జాలి బడజేసెగా రిత్త తెలిసితె పాంచభౌతికపు చెత్త నీమహాద్భుత వింతనిత్య నిత్యము క్రొత్త కొనితివొలచ్చి జవ్వనముగుత్త కాంచనాంబర ధారఘనకృపాహిత చిత్తవైన మాంత మది మితంపుసత్త [illegible]రహిరాజు చిత్రావచిత్రరుపెత్త పుడమితే డొందు నినోర్చలు[illegible]। నిజమునీకథయమృతంపు నిండుదుత్త । పవన నినుజేయువాని పాపంబు లుత్త ॥సిరు॥

47. రవిశతకోటితో రముగదా నీకాంతి। జెలగెనా నిగమాళిచే వదంతి। వెలసు నీయురమందుమే ల్పంపవలబంతి నిగమార్గ సంధాయి నీపడంతి । నీపాదతీర్థంబు నిఖిలదుష్కృతహంతి నీదాసతతి గోష్ఠి నిఖిల శాంతి ।పక్షీశభువనముల్ గుదిరించితివిదొంతి మునివరుల్ నిను జూచి కొనిరి భ్రాంతి, తేజముల నినుమేలు నీవైజయంతి । వైభవములకు పుట్టిలునీభవంతి । సిరుల॥

48. అమితమహాఘగాఢాంధకారపు నాతి నలుదిశల నిన్నోట నడుమనైతి
నేడయిన నన్నోపి వేడరాదే ప్రీతి వెయ్యేల మాలిమినయ్య నీతి। కరుణ
బ్రోచుటకు దేవరనైజ ప్రఖ్యాతిలలిమించెనిత్య లీలావిభూతి। దయ
జేయుమిక నీదుతలపు వైకదుప్రీతి। వేడగా నేర పూర్వోపలభాతి।
నిఖిలజగమేలు భూభోడినీకు నాతి। భజన గావించునిను మది
భక్తజాతి|| సిరులు||

49. అరదు గన్గొననీస దాచారసంపత్తి చిరదయాకరము నీచిత్తవృ
సకలనిర్మాణ సాధకము నీదగువెత్తి నిఖిలసంతుష్టయకారి నీదుశక్తి
మదిమించె నీరసిదు పదతామరము లొత్తి ముక్కుచనిన్ను
చేమోడ్పులెత్తి క్రీడగా శివుచే గెల్పించితివి మిత్తియన్నిటనిను
గొల్వనున్న నత్తి చక్కజేసన్ను భవముల జీవ మొత్తిమర్మమెరుగదు
పచ్చి చర్మప్రతిత్తి|| సిరుల||

50. నవరించితివిగదా సకలమైనజగత్తు కంటియా ప్రకృతినియింటిటోత్తు
అనరాదుగని విశ్వమంతనీదే జిత్తు। తమ కృపేశలిమి సుందరికినత్తు
నిత్యవైభవములో నీకథల్ తెలుపొత్తు। యతితయల్ నీరు నెయ్యంపు
దత్తు ఘనుడవీవును బ్రోవు। కద్దాత పావిత్తు। దురితముల్ బాపు
నిన్ శరణుజొత్తు। యేమిజెప్పను నాకౌర నీమహత్తు వాస్తవము నేను
దేవరవారి సొత్తు। సిరుల||

51. నీకువందనములో నిర్మల జగాత్ర కవిజననినుత శృంగారగాత్ర।
అంజలిమోడ్తు నాకంజాతదళనేత్ర క్షీరాబ్ధిశయనలక్ష్మీకళత్ర। సేయి
దండంబులో మాయనాటక చిత్రలోకైకఘనము నిలోకమిత్ర
సాష్టాంగములు నీకుసకలవేదస్తోత్ర। కాంచనాంచరధార। ఘనప
విత్ర। సగుణనిర్గుణ ధామనీసచ్చరిత్ర। తలపభవరోగముల కౌషధంబు
మాత్ర। సిరుల||

52. నిర్వాణమిప్పించు నీనామగాయత్రి। అఘుమడంచును భవదంఘ్రి
క్షేత్రి। పలవిగానోచు కోవెల నిన్న హోరాత్రి మిన్నక పుట్ట నేమిటికి
ధాత్రి। తానెమోహించిన త్రైలోక్యజనయిత్రి॥ దోషఘ్ని నీమాది
తుల నీపత్రి। అసమానతేజ నీకలగరుడిపత్రి వాద్య మారన్న
శేషుండు ఛత్రి సకలఫలదాయిని భక్తజనులపై త్రి। కరము పూజించి
మించె నిన్నె తిగిఅత్రి। సిరుల||

53. అనుపమాకారాచ్యు తానంతగోవింద వాసవార్చిత మాధవాము
కుంద మహితనిరంజ నామహాదద్భు తానంద । విది తనమోస్తు తే
విశ్వతుంద । వందారువందారు వందితముని బృంద । ఆర్త పోష
కసపదారవింద । చేమోద్భుసికనన్ను పేగువ్యాకుల మొంద ముఖ్యరోత్త
ద్విశ్వ మూలకంద । పాహినినుదల్తు వాడు పాపములు గ్రంద
జేయుమాయయ్య గతిమాలి నాదితినింద। సిరుల॥

54. నయభక్తమందార జయసంతతామోద లలిరాజయోగ లీలావినోద
ఘనదయానిధి వంద్రుడనను గావనని కాద కరుణసీకంత నాకారక
రాదమాద్రుశభవయుక్తమతులబోవగ లేదతలచి తెపత్ష పాతంబు గాద
అఘమెంత దైననిన్ ననుసరించి తె బోద వోద్యమా సికిదిసుప్ర
సాద। పెక్కుదండంబులిడెదని పేరుమీద । అదుకోమ్మిక గాదుపా
ష్మనపు మాద॥ సిరుల॥

55. నతిజేయయనఘసంతతిదక్కనిరొద్ద । ఘనపాతకుల నేల ననుటకద్ద ।
దరిలేని నాబోంట్లకరుణించగావద్ద । రామదయాసిఘే తామసుద్ద ।
తమరుదప్పవేరొండు తప్పుచక్కగదిద్ద । విడకగీర్తించు నిన్వేల్పు
పెద్ద । ముదిజేయజేతులిముల్లోకములముద్ద । వసుధపై నినుగొల్చువాడు
నిద్ద । తొల్లినినుమ్రోయనోచెనా బొల్లిగద్ద । ఆర్తులనుబ్రోవ । నీకు
బత్త్యైనపద్ద । సిరుల॥

56. తమకమార్పడెడి పాతకము లేదనివిందు । సరిలేని ఘనదయాకరుడ
వెందు ।ననుగావ కాలయాపనమేల జేశొందు।పాలింతువనిమది బాయ
కుందు । మరచియాశ్రితకోటి జెఱచితివేముందు ।రామనాభాగ్యంబు
కేమనందు । రుచిగలసిపేరు రోగంబులకుమందు ॥ సాటియానది
గాదెబల్ ఘసందు । ఘనులచేబల్కబడు ప్రతిదినమునందు। నిగమములు
జేయు నుతులన్ని నిన్నెజెందు॥ సిరుల॥

57. ఇంద్రాదివైభవం బిప్పించుమన లేదు । మహిమకై వేడినమాటగాదు।
భవరోగవైద్య సంపాద్యుండవగునాదు । ఘనరోగమిదెమాన్ప
గాదువాదు । ఏలిక వీవుండ నెవరివేడగబోదు । నీవాడ నేలకో నింద
రాదు । నిఖిలమేఘాలికి నీపాదము లెపాదు । రాజితమహారాజరాజ
వౌదు । స్వామినీసేవభవములజావమోదు । యొడయప్రమొక్కితిజేసి
నన్నొంటిచేదు॥ సిరుల॥

58. పాలించుకాలయాపనమింక జేయద్దు । వారించవే పగవారిజిద్దు । నిఖిలలోకంబెల్ల నీదెపోసరిహద్దు । మ్రొక్కితినిదెవన్ను చక్కదిద్దు । వినవింతయా భక్తజనులపై నీముద్దు । గాంచునానినురెండు కాళ్ళయొద్దు । నిఖిలాద్భుతంబులు నీమాయ నగురద్దు లీల నీదిక జేయ వేలసద్దు । కల్లగాదెంతో నీయందు కరుణగద్దు । దండమర్పింతు నాపై పదంబులద్దు॥ సిరుల॥

59. భువనమోహన నీదు భుజపరాక్రంబెన్న ఘనులకే సాధ్యంబుగాదురన్న । కరుణాంబునిధివి నిక్కంబు నీవనివిన్న । వంచింపబోకు యాచించియున్న । ఘనభవరోగసంకటముల గైకొన్న । పాహినన్గావు నీబంటనన్న । సేవించెదను నిరసించిచేయకుచిన్న । దయనేలవే దైవతములమిన్న । దాపులేదన్న తమరిపాదములకన్న । పెక్కులను నేర దండమర్పించుచున్న॥ సిరుల॥

60. నాకలోకమునీశు లీశుదివాకఖాన । నిగమపదార్థంబు నీకుజాన । యెన్నశక్యముగాదు రన్న నీకౌఖాన । నిత్యంబు హెచ్చరా నీఘురాన । సనకాదిమునులకో సంగితౌరోజీన । యెఱుగ లేడింత నిన్నిదివాన । యిచ్చుతో నన్ను నీకిచ్చితినజరాన । పడదోయకయ్య నన్నందిఖాన । నైజవిభవంపు ఫుట్టీలు నిజనాన । స్రష్టతమకిచ్చు తగుహిసాఖ్యాతియాన॥ సిరుల॥

61. కలుషమెంచక నీవె కరుణించవలెగాని నిన్నెఱింగి నుతించ నేరవూని । నిఖిలమేలెద వెట్లు నీకిది ఘనమేని । మన్నించు మికనుండ నిన్ను మాని । కంచు నిపాలించ నెంచవేదయ లేని । వాడవానను గూర్చి వసుధలోని । మహనీయమైన నీమర్యాద బోనూని । రద్దిపాలౌదువే రాజవకాని । ఘనత కాదిది నీకింత కరుణరాని । రామశృంగారవైకుంఠ రాజధాని॥ సిరుల॥

62. ఏమి నేమనరాగు యొఱిగినంతకు నిన్ను । వేదంబులేపల్క లేదుమున్ను । తమపదోద్భవగంగ భవకోటులనుగున్న । కుటిలులబ్బిమాయ గూలదన్ను । అఱుదుయా నిన్నెన్న నజహరాదులకున్న మహిమ నీచేర్చె మన్నుమిన్ను । నేరరాదేరికి నిజమైన నీతెన్ను । చింతింతు నీసేవ జేర్చుకన్ను । మోడమెంతననారౌర । నీదుచెన్ను । నేటిభక్తులపాలి తంగేటిజున్ను॥ సిరుల॥

63. పంచేంద్రియంబుల వంచించగాలేను । మదినిల్పుతరిజాడ మొదలుకోను
సంతతంబాత్మ విచారశక్తుడగాను । చేటుకైపాపముల్ జేసినాను ।
అనుకోదగని మహాపరాధిని నేను । చేమోద్రుసైన జేయబూను ।
వంచించితేనినీవాడ-గాననబోను । యెటుజొత్తు నికగతి వీవెదీను
పెక్కులననేరనీపేరు పెట్టిమ్రూను । పరగనీమీదభక్తిసంపదలనీను॥సి।

64. నాపాలిభవరోగ మోపిరెయెంతనజెప్ప । వయనేలవైతి రత్నాలతుప్ప॥
దోషినియెవ్వరుపోషింతురోయప్ప । నిత్యదయాకర నీవుదప్ప ।
భక్తాభిమానన్ పాలించునదిగొప్ప । శరణుగావమికిదేవరకుమెప్ప।
కరుణించుటకు నొండొరులవేడగనొప్ప । కఠినంబుజేయ కరిగణము
చెప్ప । బంటునోయయ్యకంటికి దంటరెప్ప । రీతిపోషించు సీతా
సమేతతప్ప॥ సిరుల॥

65. యతిసతుల్ శ్రుతుల సంస్తుతులునీపైగుప్పి మతిగొల్తురెపుడుకామముల
రెప్పి । అడలించె నవివేకమాత్మపైపైగప్పి దొలగితింకెట్లు నీత్రోవ
దప్పి । విదితమెవ్వరికి నెవ్మది నిల్వమికనొప్పి గావవే వైరివర్గముల
ఊొప్పి । నీవె దిక్కనుచున్న నీకు నా మొఱజెప్పి మోసపుచ్చకుమి
నీమోము ద్రిప్పి । కథలు నీ పేరలేనట్టి కవితపిప్పి । రామ సిద్ధల్వమికి
జెప్పరాక ఫ్రప్పి । సిరుల।

66. దాయాదులందున జ్యేయకు తలవంపు పేరాసగొన్న నీపేరుపెంపు ।
మునిలోకవినుత యమోఘంపు నీతెంపు ధాతకే తెలియదు నీతలంపు ।
కరమర్థిగొల్చు నిన్నెడు దేవతలగుంపు వెతలనీపేరంతో వెదకిచంపు ।
అగుగాదనన్ రాదు జగమంతనీపంపు లలితభవన్నుతి భవలతలదెంపు ।
అర్థినిన్గొల్చు జనులకెంతైనయింపు । కరుణ దాసుల బ్రోవ దేవరకు
సొంపు । సిరుల॥

67. అనుకోపనేమి యీయాత్మశమల్కాఫు పాటించనివ్వాగు బల్ హరీఫు।
పరికింపమిగులదుస్తరము సహాల్కాఫు సత్తెవ్వడో నీకుబల్ షరీఫు।
తలచితే మేల్ సంతతంబు సితారీఫు పరమార్థపూర నిబారియాఫు।
మధుసూదనాముదాం మదికదే తష్రీఫు భజియింపమికి బరాబరు
ఖిలాఫు । బల్కనేరదు నిన్నువీడ్చబల్కసీఫు । సుకృతనుత జేయుమయ్య
ఖుసూరుమాఫు । సిరుల॥

68. పన్నగాధిపతల్ప మన్నించు నాతప్పు దయదెల్పవేయింత తమరిచొప్పు ।
బతిమాలి మ్రొక్కెదీభవరోగమిక ద్రిప్పు బడజేసి వైరి దోర్బలుల
దెప్పు । పాపాటవులగాల్చు భవదాఖ్యయను నిప్పువదిగి నీన్గొల్వ నా
మదికిజెప్పు । చేజేతయెటులైన జేసుకో నీకొప్పు నగుగాదె నీకది
తగనిరొప్పు । ఆర్యులకు లేదు యిదివరకైన ముప్పు । వారు నిన్గొల్చి
తేర్చుకున్నారు యప్పు । సిరుల॥

69. చాలవేడిన జేయవేలకో దర్యాప్తు ఆత్మనై యవివేకమనుటజప్తు । గా
వించి వైరివర్గముల జేసె గిరప్తు । చెవిజేర్చుమయ్యా అజీజ్ గుప్తు
సన్నుతిచేదల్తు నిన్నురక్షారప్తు జేసి హరీఫులచేత కప్తు । తలపకొన
లెక్కింప తమతౌరుబల్ శిప్తు ధాత నీమాయాకృతంపు బాప్తు । అ
ద్భుతంబెంతజెప్ప ఘూర్ధైనతాప్తు బొంకుగాదింత నీనుతిబోదుముప్తు ।
సిరుల॥

70. మెచ్చివిభీషణుకిచ్చినయభయంబు కాకాసురునినేలు కనికరంబు ।
కరిరాజు బ్రోచు చక్కనిదయాళుత్వంబు ప్రహ్లాదుగాచిన పౌరుషం
బు । ఇల ద్రౌపదికికోక లిచ్చుమహాత్మ్యంబు మునులపాలించితివను
నిజంబు । శరణంటె బ్రోచేటిబిరుదున్నశపథంబు సర్వేశుడైన నీసా
ర్థకంబు । చక్కగానన్ను బ్రోచితె నిక్కవంబు । చాల బ్రోవమిదోచదే
సంశయంబు । సిరుల॥

71. నిఖిలవిశ్వంబంత నీవు బన్నినడబ్బు తగుర నీమాయాకృతంపు మబ్బు ।
అజహరాదులకైన గజిబిజిగారుబ్బు నీనుతి భవముల నీల్గద్రొబ్బు ।
రామనిన్నెఱుగువారలకు మోక్షంబబ్బు భక్తాళి నినుగూర్చి ప్రబలియు
బ్బు । భవదన్యమైన వైభవశతంబులుజబ్బు నతిజేతునా భవలతలజీ
బ్బు ॥ తమనుతులులేని కథలన్ని డబ్బుడుబ్బు భవదనుగ్రహమున శుభ
ప్రదము ప్రబ్బు । సిరుల॥

72. వేడుకోలేదు నిన్వీడు బ్రోవు గరీబు నెమ్మితో జేతుగై మొమ్మ్రదాబు ।
ఘనులెఱుంగుదురింత నినుగొల్చుతర్కీబు నిరతంబునెఱిజబర్నీ దుబాబు ।
మేదిని గలవింత నీదిహమాంబాబు తుదలేదు నిజమీన్ తూల్జకీబు ।
కరమర్థిమించె నీకరుణచే ఆఫ్తాబు ఆర్తినివారించు మన్ఖరీబు । ఊహ
నిన్నెన్నజాల నేనేహిసాబు । బల్కనేరదు నిన్నెవడొబ్బ ఖరాబు ।
సిరుల॥

73. జాగేల బ్రోవవే సకలసద్గుణధామ నారాయణా శరణాలలామ । మొ
ఱయించు కొలిచి పరమపావననామ రక్షించవేలకో రామరామ ।
నీలమేఘశ్యామ నిఖిలశాస్త్రవిభీమ చాటి మ్రొక్కెద నిన్ను సార్వభౌ
మ । నిర్వాణదాయక నిఖిలయోగక్షేమ దయజేయుమెంతో నిద్దల
తుక్షేమ । మలుపనిరొద సతమయ్యె కలిమిలేమ । పొగడతరమౌనె
నిన్ను సంపూర్ణకామ । సిరుల॥

74. గతినీవె పతినీవె ఖగకులరాడ్గామి నీవాడనేకదా బ్రోవవేమి । రక్షిం
చమికి నీవు రాదటో బదునామివేడ నేనెంతటివాడసామి । నీవుభక్తు
లను యెన్నిక లేమ పోరామి బాపవే నాదుబాపంపు లేమి । నిగమ
వాదితమార నీదివ్యరథనేమి తేడు నీసరియైక లేదు భూమి । మ్రొ
క్కెద నిన్నెడజాలడు మోక్షకామి నిత్యుడో నెవ్వడైనను నిన్నునోమి ।
సిరుల॥

75. మిన్నయిన్నిటికంటె నిన్ను బాయని నోము ముద్దుగాపవలింతె పెద్దపా
ము । పైభళీభళి నాదు భవముదీరగ బాము తగువింత నీవు రత్నాలగీము
నెఱిదాస జనులపై నీవుమేల్ మేయము అమిత సత్తామాత్రలయ్యె
శౌము । వినుతిజేజాలునిన్నన దిన మొర జాముదొరలోకమూపొకతూరి
మోము । రామనినుగొల్చు ఘనుసోకరాదు గాము తూగలేడెంతవాడు
నీతోటి సాము । సిరుల ॥

76. కొడారైనా నేడు నీవు వీడుగులాము జేసెదసీవురాంజీసలాము ।
మ్రంగజేకయ్యె చిల్యాల్ గరీబు ముదాము చిత్తగింతురు హాఖీ
ఖత్తమౌము । యిలబలాబర్ చలాయించుని అహకాముని జభక్తజను
లందు నీమఖాము । తమరాయగొని సేయుధాత హర్‌హాక్కాము
భవునకబ్బెను బరాబరయినాము ॥ కడమదొలగించు వైరి వర్గముల
ధూము నీవు జేమరుగాడె బల్ నేమనాము । సిరుల ॥

77. తెలిసెఱుంగగకాదు దేవరనీమాయ రేయింటో మ్రొక్కెదకాలు
దోయ । అచ్యుతానన్ను యిందందుజేయకతోయ సుప్రసాదముకుం
దఅప్రమేయ । పొల్పడజేసితా ప్రకృతి కిల్ల నసూయ అర్చించగలడని
న్నాతాయ । అదుకొమ్మింక నీకన్యనెవ్వనిడాయ అదరించెనజ్ఞానమ
నెటిదాయ । కరుణనీదింత లేక యీకర్మమాయస్వామి నినుగొల్వ
వున్నబ్రతికేమిసేయ । సిరుల ॥

78. దయజూడుభక్తమందారపన్నగశాయి గిలింతునినె నకు కేలుదోయి ।
నిర్వాణదాయి ఎన్నికగల్గుశీతాయి తగనీవు నెపుడు నిత్యానుపాయి ।
నీ శైనబల్ శీవు నీవుపక్కి—హుమాయిలీల నీనుతిపతిలేనిహాయి।యెటులే
దువిశ్వమందింత నీవువరాయి యావత్తునీదు మాయకళాయి । కంకని
యాజ్ఞ మొదలునిక్కపు కసాయి రామనినుదల్వవలె పగలేమి రేయి।
సిరుల ॥

79. ఏలికవనివేడి తేమిచేసెదో నేయుసామి నన్నేలు నీదే మతేయు ।
యెల్లదీనుల బ్రోతు వెందు కోతలపోయు గతిమేల పాపముల్ కడ
ద్రోయు । కడురాగతతు లాత్మన దరించినో నేయు కోరి । నిన్దల
చితే నోరుయూయు । చెప్ప నేటికి బాధ లప్పుడే యెడబాయు నేర
ములన్నిటి బారదోయు। మ్రొక్కి సేవింతుని భక్తి మొలవవేయు।కరుణ
గలవాడవీవంచు కడట మ్రోయు । సిరుల ॥

80. కరుణాంబునిధివి నిక్కంబుగా నీవేరక రినంబు దలపోయునాడురార।
మొఱబెట్టివేసారి మఱిపమూర్ఛితిపోర తోలగనో నీకీర్తి దురిత
మార । నెమ్మి నీపదములునమ్మియుండితిధీరనమ్మిక జెరచ టన్యాయ
వకార । నిందనిన్ జెందనింకెందు వేడగ జేర కావలెమోహనాకార
శూర । బుధజనస్తోత్ర వేగనాబ్రోటి ఘోర। పాతకుల నేలమికియిదే
పాటిమేర । సిరుల ॥

81. అడిరయేణికరుణించునే డహో దైత్యారి వేసారబోకు వీడ్గోసకారి ।
జేవతారులతలల్ ద్రెంచుని తల్వారి కోరడు నిన్నల కోట్లమారి ॥
చీకటిగొంగబల్ శీరసు తలారి చక్కజే జూడునన్నొక్కతూరి ।
బలిమినయనంబు బట్టించె పెడదారి అదరతి ఘనవిపినంబు జేరి । నన్ను
దెలుపగజేయవే నిన్నుగోరి అచ్యుతానంతగోవింద హరిమురారి ।
సిరుల ॥

82. నేరమెంచకు జేతు నీ కదేజోహారు యిలబ్రోతువనివింటి యిష్టహారు।
ననుగాచుకొరకె బూనవు నేడు తకరారులో ముగ్ధుని యాజ్ఞకే
తయారు । కలదంతనా హాశీఖత్తమరికి జహార్ త్వరగజేజాలు జో
తారుమారు । కరుణించవలె నేడు కదువీడు నాదారు పేరాశనున్న నీ
పెంపుపేరు । దలచియింతటిభవముల తలబుదారు । బాధదొలంగించు
మ్రొక్కెద బారుబారు । సిరుల ॥

83. నీ తొలుబిడ్డండు నెర సృష్టిజేయ నేర్చు తమపిన్నకొడుకు పాపాము
నుజేర్చు । నీ పుత్త్రి లోకుల పాపముల్ బోదీర్చు దేవర నీమాయ తెల్ల
వార్చు । నీ కుటుంబిని లోక నికరముల్ కడతేర్చు నీలీల లెంౘైన మే
లుదార్చు । భవదాఖ్య భవముల నవలీల దెగటార్చు భక్తి నీపై దైతె
ముక్తిగూర్చు । యింపు నీకథలెన్నిక పెంపుజేర్చు । దీనదుర్దశలన్నిటి
దెసకుమార్చు । సిరుల ॥

84. కాకుత్స్థవంశ శృంగార హాటకచేల గెంటించితివి వాలి నొంటికోల ।
చివ్వనించకనిల్వ డెవ్వడు నీ మ్రోలగలిపితా దుష్టరక్కసుల నేల ।
మహితము నింద్రులమన్నించితివి చాల దండమర్పింతు సద్ధర్మశీల ।
భక్తమందార మాంపాహి సద్గుణజాల నిఖిలవిశ్వంబెల్ల నీదెలీల ।
సదయనన్ బోవ జాగుజేసెదవదేల వాసవార్చితహారి నిజదాసలోల
సిరుల॥

85. పేరాశచేనున్న నోరూరగీమాల నీకెనాపైన రానిమ్మశ్రజాలి । ఘనక
ఠినంబు చేకొనకయ్య దయమాలి పాదుకొల్పవె నాకునీదుజోలి ।
నెరనమ్మితిదజాడు నీపదంబుల వ్రాలి పంచనన్నింతె బాలించు లోలి
వీడనిన్నితరుల వేడనో వనమాలి మితిలేని తవకథామృతముగ్రోలి ।
సర్వదామేలుగనె గుణశాలిశూలి తమకృపాపాత్రుడాయనా తమ్మి
చూలి॥ సిరుల॥

86. ధాతకైనను నూవెతమరుసర్కా రాలిలీల నీసాత్త్వహాలీ మొవాలి ।
నిజముగాయముడు నీనియమంపు కొత్వాలి నూహించకడలేదు నీహ
వేలి ॥ నిష్ఠతో సిరిజేయు నీహనుమంతామాలి అనఘులచేయుదెందైన
ఖ్యాలి । రచమాయాబాపురే బాల్లెదల్లీలిరామ నీవినుతిగారాదు
ఖాలి ॥ తండ్రినీకథజెడని రత్నాలథైలి । కొడెవాడైవ నీపిన్నకొడుకు
థైలి॥ సిరుల॥

87. సన్నుతించగ నేరనిన్నాత్మరంజిల్ల రామ జేనాదు నేరములడుల్ల । తల
చినన్మదినుంచు నలపవిల్లునతల్లి తానెంతనోచెనో బూనితొల్లి ॥
శరణంటిబ్రోవునన్ కరుణతోడుతనెల్ల అయ్యయో యికజేయకయ్య
లొల్లి ॥ బల్కనిన్నల్ వేడ్క తొలిమిన్నులెగ జల్లిపాన్పు నీకాకదా
పాలవెల్లి । భవుడుమెల్గనె నీకకబ్బంబులల్లి । స్వామినినుగొల్చు ధ
న్యుండు సంతసిల్లి॥ సిరుల॥

88. గుఱ్ఱనియురమునందు కల్మిలజవరాలు నిగమేతిహాసముల్ నీదలీలు
నెలదాల్పుకెఱుకంఠుడు నీకథలప్సీలు కనిమసంగితివి రక్కసులడాలు.
మాచవింతౌ తమ్మిచూలు నీతోల్చాలుఅద్దిర నీమహాత్తయినడౌలు।శీమ
సుగ్రీవుడంచునీమ మెల్పడవాలు నటనకై జేని తౌ నవ్వుటాలు।
జొమడయునడియడ నిడుములకడసముద్రోలు। వేడలేని డెనతులుంతువేన
వేలు॥ సిరుల॥

89. సకలాంతరాత్మవౌ స్వామినీకేయిల్లు వేడుకైనదిగదా జీడికల్లు।
బలుమాయవార్ధిపై వెలవనీకేచెల్లు రామసిగ్గంటె నేరములుడుల్లు।
భవదర్పితంపు కబ్బంబెంతోరంజిల్లు అన్యసంగతులు వైరాగ్యనవొల్లు।
హితుడునీకగు నతండతివేడ్కవద్ధిల్లు యహితుండు వెతలయందదరి
డిల్లు। దండమర్పింతు నారోగతతినిరిల్లు। పాసగనాపైన నీకృపారస
ముజల్లు॥ సిరుల।

90. దరిగానరాదు యెంతని చెప్పనీ కీవి తమనుతి మోక్షంబుతలరుదీవి।
శ్రీశభవత్తుల నీదళంబుల తావితలుచు రోగుల కౌషధంపుకోవి।
సజ్జనికాకార్ధిశేషహి మేథావిపస గుఱ్ఱనికాలు పసిడికావి। అర్ధి
గోరితిభవ దానందరోయీలి అగువిశ్వమునవింతలన్నినీవి। లోకముల
బ్రోచుచేడి యనిమదేవి।తమ మహోత్కృష్టకథల మృతంపుబావి॥
సిరుల॥

91. తలచిచూడగనైన తెలియదునీతావు మెండుగా భూమెల్లనిండినావు।
శ్రుతులునిగ్గనలేకమతి తెలతెలబోవువశమాదు వౌర మాదృశులకీవు।
యెఱిగినాతనికైన యేమిరేమనరావు దురితముల్ నీకరుణబౌటిసి
పోవు। గురుకృపలేకయేకోరికల్పడిబోవు కడుసాధనముల సాధ్యుడ
వుగావు। శరణుజొచ్చితి నేడునన్ కరుణబ్రోవు। స్వామినీకంటెయు
పము లింకేమిలేవు॥ సిరుల॥

92. బమ్మనుగనియోంకిబొడ్డుదామరబువ్వు తపసులవలపించెతమరిజవ్వ। హా
రునైన నీమాయసరికిలకిలనవ్వు పరగసద్గోష్ఠి నిన్నుఱుగదువ్వు। అది
లేనివారికాపదపాదుగాద్రవ్వు మిగుల నీకృపలేమిమేలుదవ్వు। క్రేపె
ల్బైనిబాణముల్బైను రక్కసులకొవ్వు నిపేరుభవముల నిల్గఱువ్వు।
రణభయంకరమా నీరథముఱవ్వు। ఆర్తపోషక నామనింతభయమివ్వు॥
సిరుల॥

93. కోతులునినుగొల్చి చేతులెత్తి తమభాష తామొసంగిన దశకాయాభిలా
ష। పరమునీంద్రులకు నాదరణచేత దిలాష్టసిశ్వేతుండ మహాత్మవిగతదో
ష। ముక్తి సంపదలునీవుంగిటి పంజాష పనికిరానిమ్ము దాసునిజిగీ
ష। అంచితనవరత్న కాంచనయభూష అఖిలాన్నృతంబు నీదైనపేష
కలుషసంహార పూర్ణశృంగారవేష సంతతము నన్నుగనజేయు సత్య
భాష॥ సిరు॥

94. దైవమానినుజూడ దయసేయవేదృష్టి దానవర్యేదేమి తమకు నష్టి
వినుతించలేడు నిన్నేడుబల్వాపిష్టి మనజేర్చునీభక్త జనులగోష్ఠి నిను
గూర్చిచేతురు నిఖిలసురల్ యిష్టి। సాగు నీయాజ్ఞతో సకలసృష్టి
నూరేండ్లువెతకి వేసారని స్వరమేష్టి కడకు నీకరుణచే గాంచె తుష్టి
వేదవేదాంగములకెల్ల నీవెపుష్టి అర్థిగోరితి బెట్టుమభయంపు ముష్టి॥
సిరుల॥

95. చేజేతనీకేమిజేతున జర్వేషుపటుమిదెతన్ దరోబ స్తుమాషు।మిగులనీవె
వుమేద్వారిగుంజాయిషు అరజేనాకు నీయందుహోషు। తెలిసిజేనైతి
ఖదీంనుండి కోషీషుపాలైతి కటనేడు బల్కరీషు। అయితినైరులచేత
జీస్పర్ ఫరామూషు బాపుమాబాప్రయేబద్ రవీషు। మది నెఱుంగడు
నిన్ను నీగమూర్ మవేషుయింత నీదయమేల్జ మాయంచుబేషు।సిరు॥

96 పంచమహాపాప సంచితంబులుజేసి అలనాట మీకథలంటె రోసి।
కూడబెట్టితి జడ కులధర్మములు గోసి దగిలితి వావివర్తనలు బాసి।
పేరాశచేనుండి పెక్కునిందలుమోసి సంచరించితి దుష్టజనుల డాసి।
అర్యులపైమించి యపరాధములగూసి మదమెక్కి న్యాయధర్మములు
మూసి। భూరిగతి జెడిపదిదలపోసి బోసి। ఆర్తిజెందితి నెట్లొ
దయాంబురాశి। సిరు॥

97. మున్నెజేసిరి ఘనుల్ నిన్నుగూర్చి తపస్సుతూగి నిన్నుడవమి దుర్వ
చస్సు। జిష్ణునిమించుని జింతిల్లు చేతస్సు తమకొసంగెను సిరి తనమన
స్సు। ఆవహించెను. భువి అవనీతేజస్సు మలుపవే యజ్ఞానమ
ను తమస్సు। నీయాజ్ఞచే గాక నెగడదొక్క జనస్సునాద నాద్భుత
మారనీధనస్సు। నిబిడమైనిండె యెడలేక నీయశస్సు। అందినిన్గొల్వ
వలెనినీయంద హస్సు॥సిరు॥

98\. చిత్రమా మంజారిజేయు న్నాదర్శ్యాస్తు పాదరిప్పించు నీయాదు దాస్తు। మధితోడగొను నజరిదుగో దరిబస్తుదయసేయు గోల్వదగిన శిస్తునిగమముల్ తమ సన్నిధిన జేయు నిషస్తుభళిగ నీనడువడిబల్దురస్తు। పరమునీంద్రులమనే వలదు నీదేపుస్తుయిది మ్రొక్కితిని జేయకికషికస్తు। మఱిగిసిన్గొల్తు దేమనావతికిస్తు।నీదసుగ్రీవు ద్వారారసేవదోస్తు॥ సిరుల॥

99\. వర్ణించరాదు నెవ్వరికైన నీకేళిసేనగా జేసితా వానరాళి। నిజభక్త జనులతో నీమువింతా హోళిపెలగించితివిగదా మింటహేళిలలి జేయు కళ్ళిమితోయ్యాలి నీమనివ్యాళి చవిగొని నీ నుతిచంద్రమాళి। నీనామనుతియె కానిన్ను జేర్చు ప్రతోళిబరపు నాపైనీకృపాప్రణాళి। అమితవిభవప్రదాయినైదైనతాళి। గలుపు నాపాప సంచయములను ధూళి॥ సిరుల॥

100\. తెలియగోదుదు రెంతోదేరినిన్ దేవళ్లు నినుతించరాదు నిన్వేయినోళ్ళ గలశేష నమునైన కడువింతపోకిళ్లు పరమార్థబోధిని పావుళోళ్ళ కడుబాడి నినునారదుడు వైచ పింపిళ్ళ దనుజాలపై మహోత్తరప్రతళ్ల బఱిగించిసురలను గరుణించికడు ప్రతుళ్ళ బోడమబో జేసి తెపూటకూళ్ళ యెంతభవమైననిను దల్చినంతవ్రేళ్ల।బర్వగా జేసితివి నీకృపైనతాళ్ళ సిరులకెరువైన జుంటిశ్రీ జీడిగంటి।ధామసుగుణాభిరామశ్రీరామరామ.

మంగళం. మంగళం. మంగళం.

నిజాంరాష్ట్రాంధ్ర సోదరులారా!

శిథిలమై పోవుచున్న తాళపత్ర గ్రంథములను గ్రంథాలయములో జాగ్రత్తగానుంచుడు. నీలగిరి పత్రికాధిపతి నల్లగొండగారికి, లేక ఈ గ్రంథాలయమునకైనఁ బంపుడు.

శాసనముల ప్రతులుదీసి మన పూర్వులచరిత్ర సంగ్రహింపుడు.

సంఘీభావమును గుర్తించి ఆంధ్రజనసంఘములను, విజ్ఞానమును గుర్తించి భాషానిలయములను ప్రతిగ్రామమున స్థాపింపుడు.

ఇట్లు భాషాసేవకుడు,

గం. రఘునాధరావు,

కార్యదర్శి.